


# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

సోమవారం 24- 03 - 2025

4 పేజీలు




# ఎవరి కొరకు ఈ విటిపిఎస్ బూడిద కాంట్రాక్ట్ టెండర్....???

- బూడిద కాంట్రాక్టును ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పటం పట్ల కోర్టును ఆశ్రయించిన బూడిద లారీల అసోసియేషన్ సంఘం...!!!
- వి టి పి ఎస్ యాజమాన్యం మాటలు నమ్మి లారీలు కొని మోసపోయాం....!!!!
- ప్రైవేటు సంస్థల చేతుల్లోకి బూడిద వెళితే లారీల ఫైనాన్స్ వాయిదాలు ఎలా కట్టాలి...????
- తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నారు అంటూ పేర్కొన్న అసోసియేషన్...!!!!
- తమను వీటీపీఎస్ యాజమాన్యం నట్టేట ముంచారంటూ ఆవేదన ....!!!
- నాడు ప్రోత్సహించి నేడు కాసుల కోసం కక్కుర్తి పడుతుందని ఆరోపణ...!!!
- స్టేజిలకు స్టేజీలు పెంచుకుంటూ పోతున్నా స్థానికులకు ఉద్యోగాలు ఎక్కడ...???
- ఊసే లేని ప్రారంభ సమయంలోని హామీలు...!!!



ఇబ్రహంపట్నం, మార్చి23, మనం న్యూస్వి టి పి ఎస్ నుండి బూడిద చెరువుకు వచ్చే బూడిదలు ఎలా బయటకు పంపాలో తెలియని పరిస్థితిలలో, విటిపిఎస్ యాజమాన్యం స్థానిక లారీ ఓనర్లను బ్రతిమాలి ప్రతిరోజు మూడు ట్రిప్పులు ఉచిత లోడింగ్ ఇస్తామని నమ్మబలుకుతూ, ఈ ప్రాంతంలోని అనేక మంది లారీ ఓనర్లచే లారీలు కోనేలా మాయమాటలు చెప్పి, లారీలు కొనేలా ఉసి కొలిపి, నాడు వారానికి 6 ట్రిప్పులు ఇచ్చిన యాజమాన్యం, వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే, కొందరి ధన దాహ అక్రమార్జన కోసం, లారీ ఓనర్ల ను బలి చేస్తూ, కేవలం వారానికి మూడు చొప్పున ఇచ్చిందని, నేడు చూస్తే సంస్థ స్వలాభాల కోసం కాంట్రాక్టర్లకు బూడిదపై సర్వహక్కులు ఇచ్చేలా పేర్కొంటూ టెండర్లను ఆహ్వానించిందని, ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, బూడిద లారీల అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలోని బూడిద కాలుష్యానికి తల్లడిల్లుతున్న అనేక గ్రామాలలోని రవాణా వ్యవస్థపై ఆధారపడి జీవితమనే నావను బూడిద లారీల రూపంలో నడుపుకుంటూ తానే ఓనరై తానే డ్రైవరై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ ను లారీల ఫైనాన్స్ వాయిదా లను కట్టుకుంటూ జీవితం సాగిస్తున్న లారీ ఓనర్లపై విటీపీఎస్ యాజమాన్యం బూడిద పై సర్వహక్కులను కాంట్రాక్టు రూపంలో ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేలా తీసుకువచ్చిన టెండర్లు గుదిబండలా మారి పోయాయి. ఈనెల చివరి నుండి కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థల ఆధీనంలోనికి బూడిదపై సర్వహక్కులు వెళ్ళిపోతే తమ కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని బూడిద రవాణా చేస్తున్న లారీల కుటుంబాలు ఎంతో దిగులు చెందుతున్నాయి. రేపటినుండి కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో లారీల ఫైనాన్స్ వాయిదా లను ఎలా చెల్లించాలో తెలియక ఎటూ పాల్పోక దిక్కుతోచని స్థితిలో ఆ కాంట్రాక్టు టెండర్ ను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించాయి. వీటీపీస్ ను నెలకొల్పే సమయంలో స్థానిక ప్రజల నుండి భూములను సేకరించి ఎంతో విలువైన భూమ్యూములిచ్చిన వారిచేతే ఈనాడు బూడిద తినిపిస్తుందని,ఆనాడు హామిలిచిన ఏ వాగ్దానాన్ని కూడా ఇప్పటికీ కూడా నెరవేర్చలేదని, మల్టి స్పెషాలిటీ హాస్పటల్, కాలుష్య బారినపడకుండా చెట్లు నాటడం, భాధిత ఏడు గ్రామాలలోమూడు నెలల కు ఒకసారి హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు ఇలా ఎన్నో హామీ లను తుంగలో తొక్కారని, ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన సీఎస్ఆర్ ఫండ్స్ 30లక్షల రూపాయలకు గానూ అరకొరగా నిధులు విడుదల చేస్తూ, బాధిత గ్రామాల ప్రజలకు బూడిద ను తినిపిస్తూ, అనారోగ్యాలను అంటగడుతూ సంస్థ మాత్రం లాబాలను గడిస్తూ ఉందని మొత్తుకున్నా పట్టించుకునే వారే లేరు. ఒక ప్రాంతానికి ఒక పరిశ్రమ వస్తే ఆ పరిశ్రమ ద్వారా ఎన్నో కుటుంబాలు ఉద్యోగాలు పొంది ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తారు. కానీ ఇక్కడ స్టేజిలు పెరుగుతున్న ఉద్యోగాలు మాత్రం ఒక్కటైనా దక్కవు ఈ ప్రాంతం వారికి బూడిదను అంటగడుతూ స్టేజ్ లు పెరిగే కొద్దీ రావలసిన ఉద్యోగాలు ఏమైపోతున్నాయో కూడా ఎవరికి అర్థం కాని పరిస్థితి. ప్రజల వైపు పోరాడాల్సిన రాజకీయ నాయకులు కూడా తమకు ఏ కాంట్రాక్టు దక్కితే బాగుంటుందా? అని ఆలోచించేవారు తప్ప నిజంగా ప్రజల కోసం పోరాడే నాయకులు ఉన్నారా అంటూ కూడా ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. నిజంగా అలాంటి నాయకులు ఉంటే సస్యశ్యామలం అవ్వాల్సిన ఈ ప్రాంతం ఇలా ఎందుకు ఉంటుంది అని కూడా ప్రశ్నించుకుంటున్నారు. ఇంతటి పరిశ్రమ ఉన్న ఈ ప్రాంతంలో కుటుంబానికి కనీసం ఒక్కరైనా ఉద్యోగులు ఉండాల్సి ఉండగా కనీసం ఐదు శాతం పీడిత ప్రాంత గ్రామాల ప్రజలకు కూడా ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితుల్లో వీటీపీఎస్ ఉంది అంటే ఈ బూడిద కాలుష్యం నీటి కాలుష్యం గాడి కాలుష్యం పంచభూతాలను కాలుష్యమయం చేసి మరే ప్రాంతంలోని వారికో న్యాయం చేస్తున్న ఈ పరిశ్రమ మన ప్రాంత ప్రజలకు అవసరమా అంటూ కూడా మదనపడే ప్రజలు ఈ ప్రాంతంలో ఉన్నారు. ఈ ప్రాంతంలోని వారు శ్వాసకోశ, కిడ్నీ, లివర్ చర్మ సంబంధిత వ్యాధులతో విజయవాడలోని హాస్పిటల్ కు వెళ్లాల్సి వచ్చి నప్పుడు హాస్పిటల్ వారు వీరికి ఉన్న సమస్య చెప్పగానే మీరు ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలా? అని అడుగుతున్నారంటే సమస్య తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాసులమో మీకా - కాలుష్యమేమో మాకా, అంటూ కొంతకాలం గా అనేకమంది ఉద్యమాలు చేసినా కూడా పరిశ్రమ యాజమాన్యం పెద్దగా చర్యలు తీసుకోకపోవడం కూడా గమనార్హం.

## నిలువు కాళ్లపైనే నిలబడుతూ క్షణాల్లో ఫోన్లో ప్రజా సమస్యల పరిష్కారం

కొండంత ఓర్పు సహనంతో రాత్రి 11 గంటల వరకు ప్రజా సమస్యలు పరిష్కారం

అదే మంత్రి నిమ్మల రామానాయుడు ప్రత్యేకత

ఓర్పు సమాధానంతో అభినందనలు వెల్లువలు



పాలకొల్లు, మార్చి 23, మనం ప్రతినిధి:నిత్యజీవితంలో మనం ఒకరిద్దరితో ఐదారు నిమిషాలు ఏకధాటిగా మాట్లాడాలంటే చికాకు పడతాం. కానీ వందల మందితో వారి సమస్యలపై ఏకధాటిగా మాట్లాడి, వారి సమస్యలను పరిష్కరించాలంటే ఎంతటి ఓర్పు, సహనం కావాలో అర్థం చేసుకోవచ్చు. ఈ రెండో కి చెందిన వారే మంత్రి నిమ్మల రామానాయుడు.

### నిలువు కాళ్లపైనే నిలబడి ఫోన్లో ప్రజా సమస్యలు పరిష్కారం ఇలా

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కు ప్రజా సమస్యల ఒత్తిడి తీవ్రంగా ఉంది.ఆయన టౌన్ లో అందుబాటులో వున్నారంటే చాలు ఆయన కార్యాలయం వద్ద జనం తిరనాల్ల ను తలపిస్తారు.ప్రజలను చాంబర్లోకి పిలిపించుకుని ఒక్కొక్కరి సమస్య విని తీర్చాలంటే రోజుకు పదిమంది సమస్యలు కూడా తీరవు.దీంతో ప్రజలని ప్రత్యేక షెడ్డు లోఅందరిని కూర్చోబెట్టి, వారికి టీ, బిస్కెట్ లతో మర్యాద లు చేసి, అనంతరం ఆయన పిఏలు, గుమస్తాల ద్వారా కాగితాలపై సమస్యలు రాయించుకుని సమస్యలను పిఏ చదివి వినిపించడం, అప్పుడు మంత్రి నిమ్మల కూర్చో కుండా నిలువు కాళ్ల పైనే నిలబడి ఆపై ఫోన్లోనే సంబంధిత అధికారులకు చేసి సమస్యలు పరిష్కరించడం మంత్రి రామానాయుడు ప్రత్యేకత.

### కొండంత ఓర్పు సహనంతో రాత్రి 11 గంటల వరకు ప్రజా సమస్యలు పరిష్కారం

మంత్రి నిమ్మల రామానాయుడు రాత్రి 11 గంటల వరకు ప్రజా సమస్యలపైనే ఓర్పు సహనంతో నిలబడి ప్రజల సమస్య పరిష్కారం కోసం కష్టపడడంలో ఆయనకు ఆయనే సాటని పలువురు అంటున్నారు. కొందరు ఉద్యోగం కోసం అయితే, కొందరు రుణాల కోసం, కొందరు ఆస్తి, సరిహద్దు తగాదాలు పరిష్కారం కోసం, కొందరైతే కుటుంబ తాగాదాలు, కూడా ఈ దృష్టికి తీసుకొచ్చి పదేపదే విసిగించడం చేస్తున్నప్పటికీ ఆయన ఎంతో ఓర్పు, సహనంతో సహనం తో సమాధానం ఇవ్వడం గొప్ప విశేషంగా పలువురు అభివర్ణిస్తున్నారు. రుణాల కోసం తన వద్దకు రావద్దని, ఎవరికి సిఫార్సులు చేయలేనని చెప్పడం గమనార్హం.

### ఓర్పు సమాధానంతో అభినందనలు వెల్లువలు

ఒకవైపు అమరావతిలో అసెంబ్లీ సమావేశాలు, రాష్ట్రస్థాయి మంత్రులు, పత్రిక సమావేశాలు, రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు లో బిజీ అవుతూనే మరోవైపు నియోజకవర్గస్థాయి లో అభివృద్ధి పనులు పరిశీలన, అధికారులతో సమీక్ష సమావేశాలు, పత్రికా సమావేశాలు తో ఎంతో బిజీబిజీగా సమయం గడుపుతున్నప్పటికీ ప్రజల సమస్యలపై పరిష్కారం కోసం సమయం వెచ్చించడం కేవలం ఆయనకు మాత్రమే సాధ్యమవుతుందని పలువురు వ్యాఖ్యానించడం విశేషం. ఎంత పనుల ఒత్తిడి ఉన్నప్పటికీ మొదటి వ్యక్తితో ఎంత ఓర్పు సహనంతో సమాధానం చెప్పారో అదే విధంగా అదే ఓర్పు, సహనంతో చివరి వ్యక్తికి కూడా ఏమాత్రం అసహనానికి గురికాకుండా ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి రామానాయుడుని నియోజకవర్గ ప్రజలు నుంచి పెద్ద ఎత్తున అభినందనలు వెలువెత్తుతున్నాయి. సీఎం చంద్రబాబు నాయుడే మంత్రి నిమ్మల రామానాయుడు ని మంత్రులు, ఎమ్మెల్యేలు స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు సేవలు అందించాలని చెప్పారంటే మంత్రి నిమ్మలకు రాష్ట్రస్థాయిలో ఎంత పలుకుబడి, పేరు, ప్రఖ్యాతలు సంపాదించారో అర్థం చేసుకోవచ్చని మరికొందరు వ్యాఖ్యానించడం విశేషం.

## పెద్దింట్లమ్మ అమ్మ వారిని దర్శించుకున్న 25 వేల మంది భక్తులు



ఉచితంగా వాటర్ సరఫరా, పదివేలు విరాళం సఖినేటిపల్లి మార్చి 23 మనం న్యూస్ సఖినేటిపల్లి మండలం కేశవదాసు పాలెం గ్రామం మెండుపాలెం నందు వేంచేసియున్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవవాలు అత్యంత వైభవముగా నిర్వహించుట జరుగుచున్నది. ఆదివారం సందర్భముగా సుమారు 25,000 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించి, మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తూ , క్యూలైన్స్ , మంచినీటి సదుపాయం మరియు చలువ పందిర్లు ఏర్పాటు చేసియున్నారు. పోలీసు శాఖ వారు ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ భక్తులకు త్వరిగతిన దర్శనం జరుగువిధముగా విశేష సేవలందించారు.ఈ సందర్భముగా భక్తుల సౌకర్యార్ధము కేశవదాసుపాలెం వాస్తవ్యులు యెనుమల బంగారురాజు ఉచితముగా వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని అందించినారు. మరియు విశాఖపట్నం వాస్తవులు దొంకాడ సుందరరావు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.10,000/- లు విరాళముగా అందించినారు.భక్తులకు ఏవిధమైన అసౌకర్యము కలగకుండా నిర్వహించుటలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం , అంతర్వేది సిబ్బంది , డిప్యూటేషన్ సిబ్బంది మరియు సేవకులు పాల్గొనియున్నారని వి . సత్యనారాయణ ఎగ్జిక్యూటివ్ అథారిటీ, పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం ,కేశవదాసుపాలెం మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అంతర్వేది వారు తెలిపారు



## రుషికొండ బీచ్ కు 'బ్లూఫ్లాగ్' ధ్రువీకరణ పునరుద్ధరణపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

- రుషికొండ బీచ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చి బ్లూ ఫ్లాగ్ హోదా వచ్చేలా చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్
- 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణపై మాట ఇచ్చి నిలబెట్టుకున్నామన్న మంత్రి దుర్గేష్
- 'బ్లూఫ్లాగ్' పునరుద్ధరణ కోసం కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపిన మంత్రి దుర్గేష్
- ప్రోత్సహించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం
- పవన్ ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్
- రాష్ట్రంలో మరికొన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

విజయవాడ మార్చ్ 23 మనం బ్యూరో విశాఖలోని రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ పునరుద్ధరణపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రుషికొండ బీచ్ కు బ్లూఫ్లాగ్ గుర్తింపు పునరుద్ధరణపై అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని ప్రకటనలో పేర్కొన్నారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ కోసం పర్యాటక శాఖ అధికారుల కృషిని, విశాఖ కలెక్టర్ హరేంద్రీ ప్రసాద్ చొరవను, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పోలీస్, అటవీ శాఖల అధికారులను మంత్రి దుర్గేష్ అభినందించారు. బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ పునరుద్ధరణకు ప్రోత్సహించిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశంలో బ్లూఫ్లాగ్ గుర్తింపు పొందిన మొదటి ఎనిమిది బీచ్‌లలో రుషికొండ ఒకటని తెలిపిన మంత్రి దుర్గేష్ నిరంతరం రుషికొండ బీచ్ లో భద్రతా ప్రణాళిక, పర్యావరణం, ట్రాఫిక్, నీటిశుద్ధి, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసామన్నారు. రాష్ట్రంలో మరిన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికేట్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. మరి కొన్ని బీచ్ లకు బ్లూఫ్లాగ్ సర్టిఫికెట్ వస్తే ఆయా బీచ్ లకు ప్రత్యేక నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఇప్పటికే రుషికొండ బీచ్ పై విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలు ఎత్తివేస్తున్నట్లు బ్లూఫాగ్ ఇండియా అధికారులు ప్రకటించి విశాఖపట్నం కలెక్టర్ కు సబంధిత ధ్రువీకరణ పత్రం అందజేశారు. మళ్లీ రుషికొండ బీచ్ కు బ్లూఫాగ్ హోదాను డెన్మార్క్ కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రకటించింది. బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన రుషికొండ బీచ్ లో మళ్లీ నీలి రంగు జెండా రెపరెపలాడుతోంది. యుద్ధప్రాతిపదిక పర్యాటక శాఖాధికారులకు దిశానిర్దేశం చేస్తూ అనతి కాలంలోనే బ్లూఫ్లాగ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్న మంత్రి దుర్గేష్ ను రాష్ట్ర ప్రజలు, పర్యాటకులు, ప్రత్యేకించి విశాఖ వాసులు అభినందిస్తున్నారు.

మనం
సోమవారం 24 - 03 - 2025

# పుష్కరాల నాటికి విక్రమహాలు ఆధునీకరణకు కృషి




**–రాకా ఆధ్వర్యంలో 'విక్రమ హాలు'పుస్తకావిష్కరణ చేస్తూ మంత్రి దుర్గేష్ హామీ**



రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ : స్వాతంత్ర్య స్ఫూర్తికి, సాంస్కృతిక వారసత్వానికి, ఆధ్యాత్మిక, సంగీత, సాహిత్య కార్యక్రమాలకు ప్రతీక అయిన విక్రమ హాలును ఆధునీకరించడానికి తప్పనిసరిగా కృషి చేస్తానని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేలా చూస్తామని, ఒకవేళ సాధ్యపడకపోతే కేంద్ర సాంస్కృతిక శాఖ నుంచి నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానన్నారు. ఏది ఏమైనా 2027 గోదావరి పుష్కరాల నాటికి విక్రమహాలు ఆధునీకరిస్తామని ఆయన సుస్పష్టంగా ప్రకటించారు. 'చారిత్రక కట్టడం విక్రమ హాలు' శీర్షికన రాకా సంస్థ రూపొందించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం విక్రమహాలులో శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. విక్రమహాలు కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణకుమార్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావులతో కల్సి పుస్తకాన్ని ప్రధాన కార్యదర్శి జివి రమణ సారథ్యంలో మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంసాంస్కృతిక నగరమని, యాధృచ్ఛికంగా సాంస్కృతిక శాఖకు మంత్రి కావడం నిజంగా తన అదృష్టమని అన్నారు. నంది నాటకోత్సవాలను పునరుద్ధరించి , సంఘ సంస్కరణలకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన రాజమండ్రిలోనే ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత మరుగున పడిన పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైభవానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఉండవల్లి అరుణ కుమార్ మాట్లాడుతూ విక్రమహాలు కట్టిన వెన్నేటి సత్యనారాయణ కుటుంబంతో తమ కుటుంబానికి మంచి అనుబంధం ఉందని, ఆయన ఇక్కడే ఇల్లు కట్టుకుని విక్రమ హాలుని పరిరక్షించారని గుర్తుచేసుకున్నారు. ఆరోజుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హిందూ సమాజం, రాజకీయ, కార్మిక, సంగీత,సాహిత్య తదితర కార్యక్రమాలకు విక్రమ హాలు వేదికగా ఉండేవని అన్నారు. విక్రమ హాలులోనే పర్వీన్ సుల్తాన్ అనే హిందుస్తానీ గాయని మీరాభజన్లు ఇక్కడ ఆలపించారని గుర్తుచేసుకున్నారు. ఈ మధ్య కాలంలో కళాకేంద్రం అద్దెలు పెంచడం వలన సంగీత కార్యక్రమాలకు విక్రమహాలు వేదికగా మారిందని ఉండవల్లి ప్రస్తావిస్తూ, రాకా సంస్థ వారు దీన్ని కొంతమేరకు బాగుచేయడం అభినందనీయమన్నారు. అయితే మంత్రి దుర్గేష్ దీనికి గ్రాంటు కేటాయించి, వీరేశలింగం టౌన్ హాలు మాదిరిగా విక్రమ హాలుని ఆధునీకరించాలని సూచించారు. అవసరమైతే పనిచేసే సమర్థులను కమిటీగా వేస్తామన్నారు. విక్రమ హాలు కార్యదర్శి అశోక్ కుమార్ జైన్, మాట్లాడుతూ కమిటీ అధ్యక్షునిగా ఉండవల్లి కొనసాగాలని, అప్పుడే విక్రమ హాలుపై ఎవరి కన్ను పడదని అన్నారు. కింద భాగంలో కార్యకలాపాలు ఏవీ సాగనందున వాటినిఖాళీ చేయించి, ఆధునీకరించాలని కోరారు. ఆర్యాపురం బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు, విశ్రాంత అధ్యాపకులు, తెలుగు వెలుగు డా. అరిపిరాల నారాయణరావు, కోశాధికారి వాడ్రేవు మల్లపరాజు, తోట సుబ్బారావు, వేగిశెట్టి కోదండ రామారావు, క్రొవ్విడి సుబ్రహ్మణ్యం, అల్లుబాబి, వి ఎస్ ఎస్ కృష్ణకుమార్, తదితరులు మాట్లాడుతూ రాకా సంస్థ వారు విక్రమ హాలుని తీర్చిదిద్దడం అభినందనీయమని, ప్రభుత్వం కూడా నిధులు కేటాయించి ఆధునీకరించాలని కోరారు. గోదావరి కల్చరల్ అసోసియేషన్ కార్యాధ్యక్షుడు యర్రమోతు ధర్మరాజు, ఉపాధ్యక్షుడు జివిఆర్ జగన్నాథం, ప్రధాన కార్యదర్శి ఎం ఏడుకొండలు, కార్యదర్శి గాదిరాజు రామరాజు, కోశాధికారి సూరపురెడ్డి తాతారావు, సహాయకార్యదర్శి గౌరీ శంకరరావు, సభ్యులు పివిఎస్ కృష్ణారావు, ఎం రమేష్, పీఎస్ శేషుకుమార్, ఎం ఎస్ సుకుమార్, ఏ నాగభూషణం, ఎస్ శ్రీనివాసులు రెడ్డి, జాస్తి మూర్తి, దేవత సుధాకర్, మారిశెట్టి జితేంద్ర, ఎబి కృష్ణ శర్మ, చాపరాల నాగరత్నం తదితరులు పాల్గొన్నారు. పుస్తక రూపకల్పనలో సహకరించినవారికి, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసారు. మంత్రి దుర్గేష్ ని సత్కరించారు. అతిధులకు జ్ఞాపికలు అందజేశారు. తొలుత జివి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరిలో జివి రమణతో పాటు డా వట్టి గంగకిషోర్, భమిడిపాటి రామకృష్ణమూర్తి, సూర్య కుమారి తదితరులు గీతాలు ఆలపించి, అలరించారు. గొడవర్తి రమాదేవి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

## పర్యాటక కేంద్రాలను సందర్శించిన స్కాట్ గైడ్స్ శిక్షణ విద్యార్థులు



భీమవరం మార్చి 23 మనం న్యూస్ : క్రమశిక్షణ ఏకాగ్రత దేశభక్తితో స్కాట్ ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్ దోహదపడతాయని, జాతీయ భావాలను పెంపొందిస్తాయని ఆంధ్రప్రదేశ్ స్కాట్ గైడ్స్ శిక్షణ ఎల్ఓసి (అమరావతి) డి ఎల్ నారాయణ అన్నారు. గత రోజులుగా భీమవరం బ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో 192 మందికి స్కాట్ గైడ్స్ పై శిక్షణా శిబిరాన్ని నిర్వహించగా ఆదివారం పర్యాటక కేంద్రాలను సందర్శించారు. దీనిలో భాగంగా 125 అడుగుల విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు, మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం, పెద అమిరం జైన్ దేవాలయాలను సందర్శించారు. నారాయణ మాట్లాడుతూ స్కాట్ బాల్యం నుంచి శిక్షణ పొందితే జీవిత గమనంలో ప్రతిభ పాటవాలలో ముందుంటారని, దేశ వ్యాప్తంగా వేలాది పాఠశాలలో స్కాట్ గైడ్స్ శిక్షణ పొంది సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని అన్నారు. చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నేను కూడా పాఠశాల విద్యార్థిగా స్కాట్ గైడ్స్ శిక్షణ పొందనని, స్కాట్ తో సమన్వయ శాంతి స్వభావాలు కలుగుతాయని అన్నారు. గరల్స్ ఎల్ వోసి అమృత జ్యోతి (మహబూబ్ నగర్) తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు బధిరుల ఎంపిక హర్షణీయం

**.. ఎమ్మెల్యే అంజిబాబు**



భీమవరం మార్చి 23 మనం న్యూస్ :హర్యానాలో ఏప్రియల్ 9 నుంచి 25వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి బధిరుల (మూగ చెముడు) క్రికెట్ పోటీలకు 16 మంది ఎంపిక కావడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జిల్లా అసోసియేషన్ నుంచి ఎంపికైన బధిర క్రీడాకారులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అంజిబాబు ఆదివారం అభినందించారు. జిల్లా బధిర అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్ష, కార్యదర్శులు ఏం కే రాజు, సిహెచ్ తాతారావు మాట్లాడుతూ 3 సార్లు బధిర క్రీడాకారులు రాష్ట్ర అంతరాష్ట్ర పోటీల్లో పాల్గొన్నారని, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బాంబే స్వీట్స్ అధినేత పొత్తూరి బాపిరాజు రూ 10 వేలు సహకారం అందించారని తెలిపారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, భీమాల శ్రీరామ్మూర్తి, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొట్టును కలిసిన వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కోడే



భీమవరం మార్చి 23 మనం న్యూస్ : మాజీ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడె యుగంధర్, పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్ సీపీ మహిళా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి కృషి చేసిన పార్టీ వైఎస్సార్ సీపీ నేనని, గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మహిళలకు ఎన్నో పథకాలను అమలు చేసిందని, కూటమి ప్రభుత్వం మహిళలకు ఎటువంటి పథకాలను అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అవుతున్నా ఉచిత బస్సు, మహిళలకు 15000 వంటి హామీలను మరిచారని విమర్శించారు. మహిళలకు ఎంతో కృషి చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. అందరితో మమేకమయ్యి జిల్లాలో మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. భీమవరం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గాదిరాజు రామరాజు, నాయి బ్రాహ్మణ జెఏసి జిల్లా అధ్యక్షులు పట్నాల గణపతి, కట్టా రవి, బొత్స ధర్మా తదితరులు మాజీ మంత్రి కొట్టు సత్యనారయణ ను కల్సిన వారిలో ఉన్నారు.

## నిబంధనలకు అనగుణంగా భవన నిర్మాణాలు చేపట్టాలి

**– కమీషనర్ కేతన్ గార్గ్**




రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ : నగర పరిధిలోని భవనాలు నిబంధనల మేరకు నిర్మించాలని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరికలు జారీ చేశారు. గదాలమ్మనగర్ లో జి.ఓ.ఎమ్.ఎస్. నంబర్ 119, 28-03-2017 లోబడి రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ ఆక్యుపెన్సీ ఫైల్ ను పరిశీలించారు. భూగర్భ జలాల పెంపు కొరకు నిర్మించిన వర్షపు నీటి సంరక్షణ గుంతలు పరిశీలించారు. భవన ఎత్తు, సెట్బ్యాక్లు మరియు అపార్ట్మెంట్కు యాక్సెస్ కలిగిన రహదారి వెడల్పు పరిశీలించి పట్టణ నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించారు. భవనం రెసిడెన్షియల్ అపార్ట్మెంట్గా మంజూరు పొంది, అనుమతి ప్రణాళికకు ఎటువంటి వ్యత్యాసం లేకుండా నిర్మించబడిందని నిర్ధారించారు. కమిషనర్ సంబంధిత అధికారులకు భవన పరిపాలన నిబంధనలను క్రమంగా పాటిస్తూ, పట్టణ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణాలను నిర్ధారించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానరు జి.కోటయ్య, డిప్యూటి సిటీ ప్లానరు సత్యనారాయణ రాజు, పట్టణ ప్రణాళికా అధికారులు పాల్గొన్నారు.

## డి.ఎన్.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఇన్ఫినిటో టెక్ ఫెస్ట్ వేడుకలు





భీమవరం మార్చి 23 మనం న్యూస్ : డి.ఎన్ .ఆర్ ఇంజినీరింగ్ కళాశాల బేసిక్ సైన్స్, హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఇన్ఫినిటో 2.%ూ% టెక్ ఫెస్ట్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. సురేష్ చంద్రజి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ వంటి రంగాలలో విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మరియు జ్ఞానాన్ని ప్రదర్శించడంపై వారు దృష్టి పెట్టాలని అన్నారు . ఇలాంటి టెక్ ఫస్ట్ లో పాల్గోవటం వల్ల వారి యొక్క శక్తి సామర్థ్యలును వారు తెలుసుకుంటారని అన్నారు. యువత కమ్యూనికేషన్ నైపుణ్యాలును , వారు అనుకున్న లక్ష్యలను సాధించాలని కోరారు. అనంతరం డి.ఎన్.ఆర్ యాజమాన్యం వారు డి.సురేష్ చంద్రజిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు) మాట్లాడుతూ ఈ టెక్ ఫెస్ట్ సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక ప్రయోజనాన్ని కల్పించే ప్రాజెక్టులను ప్రదర్శించారని అన్నారు. చెత్తను సంపదగా మార్చడం, వ్యర్థాలను శక్తిగా మార్చడంలో సాంకేతికత పురోగతి అనే అంశం విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్ నూతన ఆలోచనలను పుట్టించాయని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు తమ సాంకేతిక సామర్థ్యాలను ప్రదర్శించడానికి మరియు ఇతరుల నుండి నేర్చుకోవడానికి ఈ టెక్ ఫెస్ట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ ఇన్ఫినిటో టెక్ ఫెస్ట్ లో విద్యార్థుల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యాలను, సృజనాత్మకతను పోటీతత్వమను బయటికి తీయటానికి, వారు నేర్చుకోటానికి వినూత్న ఆలోచలను ప్రదర్శించటానికి, జ్ఞానము ను పెంపొందిచటానికి, ఈ ఇన్ఫినిటో టెక్ ఫెస్ట్ ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం విభాగాధిపతి మరియు కన్వీనర్ డా.జి.జి రత్నం మాట్లాడుతూ పోటీలలో పాల్గొన వివిధ ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వారి ప్రతిభను ఆధారంచేసుకొని ప్రధమ , ద్వితీయ, తృతీయ స్థానాలకు నగదు మరియు సర్టిఫికెట్స్ ప్రధానం చేయటం జరిగిందని అన్నారు. అనంతరం తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలలను నిర్వహించడం జరిగిందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎన్.ఆర్ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ మెంబెర్ పి .రామకృష్ణరాజు, వైస్ ప్రిన్సిపాల్ డా. బివిఎస్ వర్మ, డా. ఏ .రామమూర్తి , డా .కే. సుబ్రహ్మణ్యం, వివిధ విభాగాల అధిపతులు, టెక్ ఫెస్ట్ సమన్వాయ కర్తలు స్టూడెంట్ పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ టీబీ (క్షయవాది)దినోత్సవం

రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ :ప్రపంచ క్షయవ్యాధి (%ుదీ%) దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటారు. ఈ రోజు ప్రపంచ క్షయవ్యాధి మహమ్మారిపై అవగాహన పెంచడానికి అంకితం చేయబడింది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధులలో ఒకటిగా చెప్పుకుంటారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 1882లో డా. రాబర్ట్ కోచ్ క్షయవ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా మైకోబాక్టీరియం ట్యూబర్కులోసిస్ను కనుగొన్నట్లు ప్రకటించారు. ఈ ఆవిష్కరణ క్షయవ్యాధి నిర్ధారణ, చికిత్సకు మార్గం సుగమం చేసింది. క్షయవ్యాధి (%ుదీ%) నివారణకు సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించే లక్ష్యంతో అధికార యంత్రాంగం "అవును మనం టీబీని అంతం చేయగలం " అనే నినాదం తో సోమవారం మార్చి 24 వ తేదీన జిల్లా స్థాయిలో "ప్రపంచ టిబి దినోత్సవం " ను నిర్వహించుకోనున్నట్లు జిల్లా టిబి కంట్రోల్ అధికారి డా ఎన్ వసుంధర ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. కార్యక్రమంలో భాగంగా వై జంక్షన్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకూ ర్యాలీ అనంతరం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని తెలియ చేశారు.

మనం

సోమవారం 24 - 03 - 2025

# ఎటువంటి ఆటంకం లేకుండా త్రాగునీటి సరఫరా

- త్రాగునీటి సరఫరా ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక సెల్
- ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు 9100121190
- ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ – బి. వి గిరి

రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ :జిల్లాలో రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా విధానం ఎటువంటి ఆటంకం లేకుండా సరఫరా చేసే క్రమంలో వార్షిక ప్రణాళిక అమలులో భాగంగా 141 హ్యాండ్‌పంప్‌లు , 59 సూక్ష్మ రక్షిత నీటి సరఫరా పథకాలు మరమ్మతులు చేపట్టడం జరిగిందని జిల్లా గ్రామీణ నీటి సరఫరా సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి వి గిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వారి ఆదేశాల మేరకు జిల్లాలో నీటి సరఫరా సమస్యలని ఎదుర్కొంటున్న గ్రామ పంచాయతీలకు సాంకేతిక సహాయాన్ని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ తెలిపారు. ఓ హెచ్ ఆర్ ఎస్ ల నిర్మాణం, పైపు లైన్లు, గృహాలకు కుళాయి కనెక్షన్‌లు వంటి వాటి నిర్వహణ వ్యవస్థ గ్రామీణ మౌలిక సదుపాయాలకు ప్రభుత్వ నిధులను స్థానిక సంస్థలకు నిధులు అందజేస్తున్నట్లు తెలియ చేశారు. జిల్లా వ్యాప్తంగా 18 మండలాల పరిధిలోని 482 నివాస ప్రాంతాలకు చెందిన 14 లక్షల 74 వేల మంది కి ఆర్ డబ్ల్యూ ఎస్ ద్వారా త్రాగునీటి సరఫరా చెయ్యడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందు కోసం 2,116 చేతిపంపులు , 308 సూక్ష్మ రక్షిత నీటి సరఫరా పథకాలు, 691 ప్రజా నీటి సరఫరా (%ూబొ%) పథకాలు , ఐదు సామాజిక ప్రజా నీటి సరఫరా పథకాలు జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం క్రాష్ ప్రోగ్రామ్ కింద ఫిబ్రవరి 1 నుండి మార్చి 15 వరకు ఆర్ డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో నిర్వహణ విషయంలో ముందస్తు రిపేర్లు చేసి, రాబోయే వేసవి సీజన్ కోసం సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ఏదైనా అంతరాయం ఏర్పడితే తక్షణం మరమ్మత్తులు చేపట్టేందుకు వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సరఫరా లో ఫిర్యాదులను స్వీకరించడం కోసం రాజమహేంద్రవరం ప్రధాన కార్యాలయంలో ఫోన్ 9100121190 నెంబరు ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయా ఫిర్యాదులను నమోదు చేసి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని పథకాలు పని చేసే పరిస్థితిలో ఉన్నాయన్నారు. త్రాగునీటి మూలం ప్రధానంగా బోరు నీరు. గోదావరీ నుండి వడపోత తర్వాత ఉపరితల నీటి ద్వారా స్థిరమైన నీటిని సరఫరా చేయాలని ప్రతిపాదించింది ప్రాజెక్ట్ 50% రాష్ట్ర వాటాతో కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం జల్ జీవన్ మిషన్ ప్రాజెక్ట్‌ల దిగువ పేర్కొన్న నాలుగు స్థానాలు గుర్తించడం జరిగిందన్నారు. తద్వారా భవిష్యత్తులో త్రాగునీటి సరఫరా విధానం ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు సాధ్యం అవుతుందని తెలిపారు.కాకినాడ మరియు కోనసీమ జిల్లాలలో కొంత భాగంతో పాటు రాజమండ్రి రూరల్, కడియం, బిక్కవోలు మరియు అనపర్తి మండలాలను కవర్ చేయడానికి ధవళేశ్వరం వద్ద రూ. 1650 కోట్ల అంచనా వ్యయంతో విజ్జేశ్వరం వద్ద – పశ్చిమగోదావరి జిల్లాతో పాటు ఉండ్రాజవరం, పెరవలి, నిడదవోలు, చాగల్లు, కొవ్వూరు, తాళ్లపూడి మండలాల్లో రూ. 1400 లక్షలు వ్యయంతో ఈ రెండు పనులు టెండర్లు పరిష్కరించబడ్డాయి మరియు 2025 ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతాయి.భవిష్యత్ అవసరాలకు సంబంధించి ప్రతిపాదించిన పోలవరం రైట్ బ్యాంక్ వద్ద పోలవరం రిజర్వాయర్ రూ. 450 కోట్ల అంచనా వ్యయంతో ఏలూరు జిల్లాతో పాటు గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలకి , అదే విధంగా పోలవరం ఎడమ ఒడ్డున ఉన్న పోలవరం రిజర్వాయర్ కవర్ చేయడానికి రూ. 750 కోట్ల అంచనా వ్యయంతో గోకవరం, సీతానగరం, కోరుకొండ, రాజానగరం మరియు రంగంపేట మండలాలు కవర్ చేస్తూ ప్రతిపాదించడం జరిగిందన్నారు.

# పేదలకు వైద్యం అందించడంలో వాసవి సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయం.

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్జగ్గయ్యపేట పట్టణంలో జెఆర్సి కళాశాల ఆవరణలో ఆదివారం శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో, పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ వారి సహకారంతో, జేఆర్సి విద్యాసంస్థల వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి సమాజానికి వాసవి సేవా సమితి లాంటి సంస్థలు ఎంతో అవసరమని ప్రజలు ఇటువంటి వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో రోగులకు పరీక్షల నిర్వహించి మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ అధినేత పల్లెం ఆకాష్ , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్సీ విద్యా సంస్థల సెక్రటరీ/ కరస్పాండెంట్ పెను గొండ రాజీవ్ ప్రిన్సిపాల్



కెఎన్ రమేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, కౌన్సిలర్స్ కన్నెబోయిన రామలక్ష్మి, జిల్లా వాసవి సేవాసమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా వాసవి సేవాసమితి గౌరవాధ్యక్షుడు పేరూరి నరసింహారావు , అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు, కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, కోశాధికారి కంభంపాటి రవికుమార్, యువజన విభాగం అధ్యక్షుడు చౌట రమేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి రాజారావు,, మాజీ అధ్యక్షుడు తుమ్మేపల్లి నరేందర్ రావు, జగ్గయ్యపేట వాసవి సేవా సమితి అధ్యక్షుడు కర్లపాటి కొండ, నియోజకవర్గ ఏపిఎంపిఏ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు కాకరపర్తి వెంకట రమేష్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు రవికుమార్ , మోటమర్రి లక్ష్మి, వాసా నాగమణి అలేఖ్య, పువ్వాడ పార్థసారథి, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు,మరియు వాసవి సేవాసమితి సభ్యులు మరియు వైద్యులు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలో రూ 95.44 లక్షల కుటుంబాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ దిశగా ఎన్డీఏ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది.
- మూడు చిన్న గ్రామాల్లో రూ 2.31 కోట్లు మంచినీటి పథకాలకు శ్రీకారం.
- రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...



పాలకొల్లు, మార్చి 23,మనం ప్రతినిధి :గత ప్రభుత్వంలో మంచినీటి పథకాలను నిర్లక్ష్యం చేసి మంచినీళ్లు కూడా అందించ లేకపోయారని,కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో మంచినీటి పథకాలకు పూర్వవైభవం తీసుకువచ్చి స్వచ్ఛమైన త్రాగునీరును రెండు పూటలు పుష్కలంగా అందిస్తామని మంత్రి రామానాయుడు అన్నారు.ఆదివారం యలమంచిలి మండలం కాజ (పడమర), కాజ (తూర్పు ),ఊటాడ గ్రామాల్లో రూ 2.31 కోట్లతో జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి పథకాల అభివృద్ధి పనులకు భూమిపూజలు, శిలాఫలకాలను మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు.గ్రామాల్లో ప్రజలు అడుగడుగునా మంత్రికి ఘన స్వాగతం పలికారు.మంగళ హారతులను ఇచ్చి మంత్రి రామానాయుడు నుదుటన మహిళలు కుంకుమ తిలకం దిద్దారు. అందరినీ పేరుపేరున చిరునవ్వుతో పలకరించి, యోగక్షేమాలు అడిగి,గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ జలజీవన మిషన్ ద్వారా రాష్ట్రంలో రూ 95.44 లక్షల కుటుంబాలకు కుళాయిల ఏర్పాటు ద్వారా స్వచ్ఛ తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని అన్నారు.గత ఐదేళ్ల పాలనలో జలజీవన్ మిషన్ అమలుకు కేంద్రానికి కట్టాల్సిన రాష్ట్ర వాటాను ఎగ్గొట్టి, ఉన్న నిధులు పక్కదారి పట్టించారని అన్నారు.గత ఐదేళ్లల్లో జలజీవన్ మిషన్ ద్వారా కేవలం రూ 22.50 కోట్లు మాత్రమే ఖర్చు చేయడంతో పాటు 2024 నాటికి ముగిసిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడి 2027 వరకు కొనసాగించడంతోపాటు కేంద్రాన్ని రూ 55 వేల కోట్లు అవసరమని కోరడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన రూ 1674 కోట్ల బకాయిలను ఎగ్గొడితే కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు.రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన సొమ్ములను 48 గంటల్లో చెల్లించి, రైతన్నలను ఆదుకున్నామని తెలిపారు.గత ప్రభుత్వ విధ్వంసం పాలన నుండి నేడు ప్రజా ప్రభుత్వం కాలువలు, డ్రైన్లల్లో పూడిక తొలగింపు, మెయింటినెన్స్ వంటి పనులతో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా ఉండేలా కృషి చేస్తున్నామని అన్నారు.చంద్రబాబు సంక్షేమ పథకాలను అందిస్తూనే అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,యంపిడివో యన్. ప్రేమాన్విత,డిఇ పి.శ్రీనివాస రావు,ఈవోపిఆర్డి జక్కంశెట్టి దుర్గాప్రసాదు,వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు గుబ్బల వేణుగోపాలస్వామి, పాలంకి శ్రీనివాసరావు,బుడితి జయరాజు,నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు,బోనం నాని,ఉన్నమట్ల కబర్ధి, కోడి విజయభాస్కర్,బొప్పన హరి కిషోరు,చిట్టూరి సీతారామాంజనేయులు, అరిమిల్లి రామశ్రీనివాసు, కడలి గోపాలరావు,మాత రత్నరాజు,తాళ్ళ నాగరాజు, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పీతల శ్రీనివాసు,పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు,టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి.

**ప్రజా సమస్యలపై సిపిఎంఆధ్వర్యంలో రెండు రోజులు ప్రజా చైతన్య యాత్రలు..**

**ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ...**






పోలవరం,మార్చి 23(మనం న్యూస్):కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ విమర్శించారు.సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో మార్చి 17నుంచి 25వరకు బుట్టాయగూడెం పోలవరం మండల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలను ఆదివారం పోలవరంకు చేరుకుంది.స్థానిక అంబేద్కర్ విగ్రహం బస్టాండ్ సెంటర్ వద్దసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ యాత్రలను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికలలో టీడీపీ, జనసేన,బీజేపీ లు కూటమిగా ఏర్పడి అమలు కానీ హామీలు ఇచ్చారన్నారు.జిఒ నెం 3 కి చట్ట భద్రత కల్పించాలని, ఏజన్సీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలను గాలికి వదిలారని ఎద్దేవా చేశారు.విద్యుత్ చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్లు బిగిస్తూ సామాన్యులపై భారాలు మోపడం దారుణమన్నారు. నాణ్యమైన కరెంట్ ఇస్తామని చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బింగించబోమని చెప్పి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు చేశారు.కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను అమలు చేయడంలో బీజేపీ రాష్ట్రానికి ద్రోహం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం దిశగా పాటుపడాలని లేని పక్షంలో ప్రజా ఉద్యమాలే జవాబు ఇస్తాయని ఆయన హెచ్చరించారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సాగులో ఉన్న ఎల్టీఆర్ 1/70 చట్టం ప్రకారం అడంగల్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తాతల కాలం నుండి భూములను సాగు చేస్తున్న వారందరికీ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పట్టాలు ఇవ్వాలన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పోలవరం నిర్వాసితులందరికీ న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని అన్నారు. పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ పోలవరం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ని త్వరగతిన పూర్తిచేసి మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంత మారుమూల గ్రామాలకు రోడ్లు వేసి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.ఈ యాత్రలో సిపిఎం మండల నాయకులు బొరగం భూచందర్రావు,పోలోజు నాగేశ్వరరావు, చుంద్రు బుల్లెమ్మ.ఎస్.సాయి కృష్ణ, గోకూరి పాండవులు,కే.భీమరాజు, అనూష,రాజు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలు సాధించాలి





వేలేరుపాడు. మార్చి 23(మనం న్యూస్)ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వర్ధంతి. ఆదివారం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ నందు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్ 94వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి యర్రా మధు, మండల అధ్యక్ష కార్యదర్శులు కంగాల గంగరాజు, బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు చిన్న వయసులోనే స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ దేశంలో దోపిడీ,అణచివేత అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు.నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా,వైద్యం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.విద్య అనేది పేదవాడికి అందని ద్రాక్ష లాగా మార్చారని అన్నారు.వైద్యం కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి నేడు ఎంతోమంది పేద ప్రజలు రోగాలు వస్తే వైద్యం చేయించుకోలేని పరిస్థితులలో చనిపోతున్నారని అన్నారు.దీనికి పూర్తిగా బాధ్యత ప్రభుత్వాలదని విమర్శించారు.నేడు దేశంలో నిరుద్యోగ రేటు పెరిగిపోయిందని, నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యావని ఆరోపించారు. నేటి యువత దోపిడి,అన్యాయాలు,అక్రమాలకవ్యతిరేకంగా సంఘటితమై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాగేశ్వరావు,సత్తిబాబు, భీమరాజు,ముత్యాలరావు,ముత్యాలరావు, భీమ్మయ్య, నాగేష్ అంజిబాబు, తరుణ్,శాంతి,వెంకటేశ్వర్లు, నందిని, మాళవిక, మహేశ్వరీ,తదితరులు పాల్గొన్నారు.

# పసల కృష్ణభారతి మరణం పట్ల ఎంపీ పురందేశ్వరి సంతాపం



రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబానికి చెందిన గాంధేయ వాది పసల కృష్ణభారతి (92) మరణం పట్ల రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర సంతాపం తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్ స్నేహపురి కాలనీలోని స్వగృహంలో ఆమె మరణించారన్న విషయం తెలుసుకుని ఎంపీ పురందేశ్వరి స్పందిస్తూ ఒక సంతాప ప్రకటన విడుదల చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు పసల కృష్ణమూర్తి– అంజలక్ష్మి దంపతుల రెండో కుమార్తె అయిన కృష్ణభారతి తుదివరకు గాంధీజీ ప్రవచించిన విలువలతో జీవించారని ఆమె కొనియాడారు. పలు విద్యాసంస్థలకు ఆర్థికంగా చేయూత అందించారని, ముఖ్యంగా దళితుల్లో విద్యావ్యాప్తికి కృషిచేశారని పేర్కొన్నారు. గోశాలలకు భూరి విరాళాలు సమకూర్చారని ఆమె పేర్కొన్నారు. 2022 జులైలో భీమవరంలో జరిగిన అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ సందర్భంగా కృష్ణ భారతిని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సత్కరించి, ఆమెకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారని ఎంపీ పురందేశ్వరి గుర్తుచేసుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వం పెట్టిన తీవ్ర ఆంక్షలను ధిక్కరించి భీమవరం సబ్ కలెక్టర్ కార్యాలయంపై జెండా ఎగురవేసిన ఘటనలో కృష్ణమూర్తి దంపతులకు 1932 జూన్ లో కఠిన కారాగారవాసం విధించారని, జైలులో ఉన్న సమయంలోనే అంజలక్ష్మికి కృష్ణ భారతి జన్మించారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. కారాగారంలో జన్మించిన శ్రీకృష్ణుణ్ణి, స్వతంత్ర భారతి ఆకాంక్షను గుర్తు చేస్తూ, కృష్ణ భారతి అని పేరుపెట్టారని, అన్నప్రాశన కూడా తోటి ఖైదీల సమక్షంలో జైల్లోనే జరిగిందని, ఆవిధంగా కృష్ణభారతి తొలి 10 నెలల బాల్యం కారాగారంలోనే గడిపారని ఎంపీ పేర్కొన్నారు. జీవితాంతం కృష్ణభారతి గాంధేయ విలుగలతో జీవించారని, వివాహం కూడా చేసుకోకుండా సమాజ సేవలో గడిపారని ఎంపీ పురందేశ్వరి కొనియాడారు. ఆమెకు సద్గతులు కలగాలని దేవుని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణంను సందర్శించిన కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక.

జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్సాధారణ తనిఖీలలో భాగంగా ఆదివారం జగ్గయ్యపేట విచ్చేసినకృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక కు, జగ్గయ్యపేట న్యాయమూర్తి ఎం . శోభారాణి సాదర స్వాగతం పలికారు. పరిపాలన పరమైన విషయాలను తెలియజేసారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు దస్త్రాల దశలో ఉన్న జగ్గయ్యపేటకు సబ్ కోర్ట్ మంజూరు విషయంను, అదేవిధంగా పెనుగంచిప్రోలు సివిల్ జూరిస్డిక్షన్ విషయమై నివేదికను త్వరతగతిన గౌ"హైకోర్టు వారికి అందజేయవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు, బడే జోగింద్ర కుమార్, బి నరసింహరావు, రావూరి ప్రసాద్, శ్రీధర్, అప్పన మాధురి, ఎం.ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేసిన మహానేత దొమ్మేటి వెంకటరెడ్డి యువతకు స్ఫూర్తి,ఆదర్శం.

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...**



పాలకొల్లు, మార్చి 23,మనం ప్రతినిధి :పోరాటస్ఫూర్తి,సమాజ మార్పు కోసం విద్య అవసరమని విద్యకు,వివిధ అభివృద్ధి సేవా కార్యక్రమాలకు తన ఆస్తిని ధారపోసి త్యాగమూర్తి దొమ్మేటి వెంకటరెడ్డిని మంత్రి రామానాయుడు కొనియాడారు.ఆదివారం పట్టణంలో దొమ్మేటి వెంకటరెడ్డి 172 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలను వేసి మంత్రి రామానాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్ ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని గట్టిగా పోరాడిన వ్యక్తి అన్నారు. ఈడిగ అన్న పదాన్ని బ్రిటిష్ వారితో పోరాడి శెట్టిబలిజగా మార్పించిన మహానుభావుడని అన్నారు.తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత బిసి సంక్షేమానికి పెద్దపీట వేసి,అన్ని రంగాలలో మంచి ప్రోత్సాహం అందించామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కోడి విజయభాస్కర్, మామిడిశెట్టి పెద్దిరాజు, బోనం నాని,చినమిల్లి గణపతిరావు, కడలి గోపాలరావు,గూడూరి హనుమంతరావు, బురాబత్తుల రాంబాబు,శెట్టి బలిజ నాయకులు,పట్టణ ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యా నాయక్ తండా రోడ్డు ను పట్టించుకునే నాథుడే లేడా .

**సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు**



జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్జగ్గయ్యపేట మండలం,బూదవాడ గ్రామానికి హేమలెట్ గ్రామమైన రెడ్యా నాయక్ తండా రోడ్డు దుస్థితిని పట్టించుకునే నాథుడే కరువైన్నారని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ఆరోపించారు.బూదవాడ గ్రామం నుండి పాలేరు బ్రిడ్జిని ఏర్పాటు చేసి తారు రోడ్డును ప్రజావసరం కోసం ఏర్పాటు చేసి ప్రజల కలలు నిలవ కముందే సుమారు ఆరు నెలల క్రితం వచ్చిన తుఫాను తాకిడికి పూర్తిగా తారు రోడ్డు కొట్టుకుపోయి పాడైపోయింది.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల రోడ్డు ను పునరుద్ధరిస్తున్నట్లు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతుంది.నేటికి బూదవాడ గ్రామం పాలేరు బ్రిడ్జి మీదుగా రెడ్యా నాయక్ తండా కు గల తారు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి ప్రజలు ఇక్కట్లు పడుతున్న ప్రభుత్వానికి గాని,అటు మేము గ్రామానికి ఏదో చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సమీపంలోని సిమెంట్ లిమిటెడ్ కర్మాగారం కనీసం పట్టించుకోక పోవడం దారుణమని సిపిఐ పార్టీ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు ఆరోపించారు.ఇదేనా రోడ్లను ప్రభుత్వం అభివృద్ధి చేయడమా అని ఆయన ప్రభుత్వాన్ని పత్రిక ముఖంగా ప్రశ్నించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జనసైనికునికి నివాళులర్పించిన జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జనసైనికుడు ఆదరణ వంశీకృష్ణ మృతదేహానికి జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాళు లర్పించారు.జగ్గయ్యపేట పట్టణం లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు శనివారం రోజున అనుమంచిపల్లి గ్రామ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వత్సవాయి మండలం, లింగాల గ్రామానికి చెందిన జనసైనికుడు ఆదర్ల వంశీ కృష్ణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిం చారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతినీ ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు జనసేన నేతలు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**సి ఐ పి వెంకటేశ్వర్లు**



జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్ పట్టణంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కలిగిన వారికి సిఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. పట్టణంలో శాంతిభద్రతలకు ప్రజా జీవనానికి ఎలాంటి భంగం కలిగించిన సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెడు నడవడిక కలవారు తమ ప్రవర్తనను మార్చుకోవాలని గంజాయి ,అక్రమ మద్యం ,బెదిరింపులు తదితర ఘటనాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై లు బి ఈ వెంకటేశ్వరరావు, రాజు లు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలి



కుక్కునూరు, మార్చి 23. ( మనం న్యూస్ )యువత భగత్ సింగ్ అడుగుజాడల్లో నడవాలని సీపీఐ పార్టీ కుక్కునూరు మండల సమితి కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి పిలుపునిచ్చారు.స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం, సీతారామనగరంలో ఆదివారం భగత్ సింగ్ 94 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.తొలుత సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వెంకటాచారి మాట్లాడుతూ సింగ్, రాజగురు,సుఖదేవ్ లు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన దేశభక్తులని కొనియాడారు.దేశంలోని ప్రజలకు వాక్ స్వాతంత్రమే కాకుండా,ఆర్థిక సామాజిక రాజకీయ స్వాతంత్ర్యంతో కూడిన సమానత్వం రావాలని సింగ్ కోరుకున్నాడన్నారు. ఆయిన రచనలు నేటి యువతరం అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం ఉద్యమంలో పాల్గొన్న సింగ్, రాజగురు, సుఖదేవ్ లాంటి యువతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత అవినీతి రహితమైన రాజకీయాల్లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కుక్కునూరు మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి. రమణయ్య, నాయకులు నకిరికంటి. నాగరాజు,దేవా, గంగ,దావీదు పాల్గొన్నారు.

## ఉల్లాస్ - నవభారత్ సాక్షరత కార్యక్రమము

**- అంచనా పరీక్ష**





రావులపాలెం మార్చి 23 మనం న్యూస్. మండలంలో ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ అఫ్ లైఫ్ లాంగ్ ఫర్ అల్ ఇన్ సొసైటీ) కార్యక్రమం కొరకు గుర్తించిన 792 మంది నిరక్షరాశులైన వయోజనులకు 05-11-2024 నుండి 19-03-2025 వరకు వాలంటరీ టీచర్లు ద్వారా ప్రతీ రోజు సాయంత్రం క్లాస్ లు నిర్వహించడం జరిగింది. ఈ సమయంలో వారు నేర్చుకున్న పాఠాలకు గాను ఆదివారం అబ్యాసకులకు (ఫ్లాంట్ ఫౌండేషన్ లిట్రసి న్యూమరసి అస్సెస్మెంట్ టెస్ట్ ) అసెస్మెంట్ కొరకు రావులపాలెం మండలంలోని 29 ఎంపీపీ స్కూల్స్ నందు ఉల్లాస్ - నవభారత సాక్షరతా కార్యక్రమము - అంచనా పరీక్ష జరిగింది. రాష్ట్ర పర్యవేక్షకులు పి. శేషు కుమార్ ఎడి డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ వారు రావులపాడు పంచాయితీ పూరేటివారిచెరువు గ్రామంలో, ఊబలంక గ్రామాల్లో పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యా శాఖ నోడల్ ఆఫీసర్ జి. విజయ భాస్కరరావు , డ్వాక్రా ఏపీఎం అలివేలు మంగమ్మ , సీసీ విజయ్ , అంగన్ వాడి టీచర్లు , వివోఏ లు, వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

## పున్నపు బూరయ్య మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటు





రావులపాలెం మార్చి 23 మనం న్యూస్. రావులపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాజీ టి.యన్.టి.యు.సి. అధ్యక్షుడు పున్నపు సూర్యనారాయణ (బూరయ్య) మృతి తెలుగు దేశం పార్టీకి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. బూరయ్య మృతి వార్త తెలుసుకున్న సత్యానందరావు హుటాహుటిన బూరయ్య స్వగృహానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తంచేశారు. బూరయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి వెంకటస్వామి, గుత్తుల పట్టాభిరామారావు, కాసా విద్యాసాగర్, కంటంశెట్టి శ్రీనివాసరావు, నందం వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు లో పిచ్చికుక్క స్వైర విహారం

**పలువురికి గాయాలు**

**పట్టుకోవాలని 13వ వార్డు ప్రజల విజ్ఞప్తి**

పాలకొల్లు, మార్చి 23, మనం ప్రతినిధి:పాలకొల్లు పట్టణంలోని 13 వ వార్డులో పిచ్చికుక్క స్వైర విహారం చేసి పలువురు ని గాయపరిచింది. పిచ్చికుక్క పిల్లల కుక్క కావడంతో అవార్డు వీధిలో వెళ్లి వచ్చే వారి మీద దాడి చేయడంతో పాటు, దాని పిల్లలను కూడా కరచి గాయపరుస్తోందని ఆ వార్డుకు చెందిన గ్రంధి నాని తెలిపారు. మరింత మందిని దాడి చేయకముందే వెంటనే ఆ పిచ్చి కుక్కని పట్టుకోవాలని అవార్డుకు చెందిన గ్రంధి నానితో పాటు, పలువురు అవార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బందిని కోరారు.

## ర్యాలి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**అనూస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించిన చిన్నం చంద్రారెడ్డి.**

**మొదటి రోజు చింతా లావణ్య కుమార్ సౌజన్యంతో పుచ్చకాయ జ్యూస్, మజ్జిగ పంపిణీ.**





ఆత్రేయపురం మార్చి 23 మనం న్యూస్. అత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అనూస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ వేసవి కాలంలో ర్యాలి గ్రామంలో గల ప్రసిద్ధ దేవాలయాలు శ్రీజగన్మోహని కేశవ స్వామి ఆలయం, శివాలయాలను సందర్శించే భక్తులకు, అదేవిదంగా బాటసారుల దాహార్తి తీర్చడానికి స్థానిక అనూస్ హెూమ్ వద్ద చలివేంద్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త సౌభాగ్య గ్రూప్స్ అధినేత చిన్నం చంద్రారెడ్డి ప్రారంభించారు. తొలి రోజున చింతా లావణ్య కుమార్ సౌజన్యంతో పుచ్చకాయ జ్యూస్, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనూస్ సభ్యులు శ్యామ్ జాదుగర్, అన్నపూర్ణ, తేజశ్రీ, మోహిత్, సీతలు పాల్గొన్నారు.

## మారెమ్మ మాన్యంలో నూతన రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట మార్చి 23 మనం న్యూస్. కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం మారెమ్మ మాన్యంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను అలాగే మారెమ్మ మాన్యం నుంచి సమితి రోడ్డును కలిపే విధంగా ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్డును స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో త్సామా బాబు, చీకట్ల అబ్బు, బండారు వీరబాబు, పప్పుల కొత్తయ్య, గనిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల పేరుతో మోసం చేసిన హౌసింగ్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు ఏవి

**కొత్తపేట నియోజకవర్గంలో టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్, బాధితులకు శాపంగా మారింది.**



బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు :- లిగుర్రపు కొత్తియ్య. రావులపాలెం మార్చి 23 మనం న్యూస్. కొత్తపేట నియోజక వర్గం, రావులపాలెం మండలం లో ఇళ్ల స్థలాల పేరుతో మోసం చేసిన హౌసింగ్ కార్పొరేషన్ అధికారులపై ఇప్పటికి చర్యలు లేవని రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామంలో చివారు (మల్లయ్య దొడ్డి) జమిందార్ కాంప్లెక్స్ లో గల బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశం లో బీఎస్పీ కొత్తపేట నియోజకవర్గ అధ్యక్షులు గుర్రపు కొత్తియ్య మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ బాధితులకు వరంగా ఉండాలి కానీ "శాపంగా" మారిందన్నారు. ప్రజా దర్బార్ వేదికలో సమస్య పరిష్కారం కొరకు స్థానిక ఎమ్మెల్యేకు అర్జీ పెట్టుకుంటే బాధితులకు న్యాయం జరగని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వివరాల్లోకి వెళితే రావులపాలెంలో ఇళ్ల స్థలాల పేరుతో కోటి రూపాయల పైబడి వసూలు చేస్తూ మాకు అన్యాయం జరిగిందని బాధితులు ప్రజా దర్బార్ లో నెల రోజుల క్రితం అర్జీ పెట్టుకుంటే ఇప్పటికీ వారికి న్యాయం జరగలేదన్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం హౌసింగ్ అధికారులు డి.ఈ. ఈ. శ్రీనివాస ప్రసాద్, ఏ.ఇ జేజిబాబు అనుమతితో ఇరువురి అండదండలతో వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీహరిమురళీకృష్ణ అతని కుమారులు భరత్, సాయి, గుజ్జు శివ ప్రసాద్ అను వ్యక్తులు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని చెప్పి మా వద్ద నుంచి 0.2 సెంట్లు స్థలానికి 1,50,000/- రూపాయలు ఇవ్వాలని నమ్మించి వసూలు చేసి ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు అని బాధితులు తెలిపారన్నారు. కూటమి ప్రభుత్వం బాధితుల పట్ల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలబడి మరలా ఇలాంటి మోసాలు జరగకుండా విచారణ జరిపి సదరు అధికారులను విధులు నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ బాధితులకు ప్రభుత్వ అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు న్యాయం చెయ్యకపోతే ఇతర సంఘాలతో, బాధితులతో కలిసి ప్రత్యక్ష కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కే.గంగరాజు ఉపాధ్యక్షులు నెల్లి మహేష్ సెక్రటరీ కుసుమే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



**31ద్విచక్ర వాహనాలు స్వాదీనం**

**ఇద్దరు అరెస్ట్**

# మోటారు సైకిల్ దొంగలు అరెస్ట్



రాజమహేంద్రవరం, మార్చి 23, మనం న్యూస్ :పలు ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసులలో ముద్దాయిలుగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, సుమారు 16 లక్షల రూపాయలు విలువ చేసే 31 బైక్ లు రికవరీ చేసినట్లు సెంట్రల్ జోన్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.రమేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం రాజమహేంద్రవరం ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో మోటార్ సైకిల్ ల దొంగతనాలు ఎక్కువ అవుతున్న కారణంగా ప్రత్యేక నిఘా పెట్టిన ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ ఆర్ కె బాజీలాల్ ఆధ్వర్యంలో ఎస్సై ఎస్.శివప్రసాద్, క్రైమ్ పార్టీ పిసి 521 కె ప్రదీప్ కుమార్, పిసి- 1439 ఎస్. వీరాబాబు, పీసీ - 1067 వి.శివ ప్రసాద్ లచే ప్రత్యేక నిఘా పెట్టగా రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మోటార్ సైకిల్ ల దొంగతనాలు చేసే వ్యక్తులైన 1) తూర్ల సోమయ్య, శ్రీనివాస్, మర్లమూడి గ్రామం, నల్లజర్ల మండలం మరియు దొంగతనం చేసిన బైక్ లను కొన్న 2) చీర్ల కిషోర్, %ా/శీ% సుబ్బారావు, జగన్నాధపురం గ్రామం, నల్లజెర్ల మండలం అను వారిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా, తూర్ల సోమయ్య గత 3 నెలల కాలం నుండి రాజమండ్రి మంగళవారపుపేట, కుమ్మరి వీధిలో నివాసం ఉంటూ, రాజమండ్రి,కోరుకొండ, నల్లజెర్ల మరియు ఏలూరు, విజయవాడ చుట్టుపక్కల ప్రదేశాలలో బైక్ దొంగతనాలు చేసినట్లు, తన వద్ద నుండి రెండవ వ్యక్తి అయిన చీర్ల కిషోర్ బైక్ లను కొన్నట్లు తెలిపినారు. సదరు వ్యక్తుల వద్ద నుండి మొత్తం 31 బైక్ లు రికవరీ చేసినట్లు తెలిపారు. రాజమండ్రి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 బైక్ లు, రాజమండ్రి 3టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో 9 బైక్ లు, రాజమండ్రి 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లో 3 బైక్ లు, నల్లజెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2 బైక్ లు, కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైక్, ఏలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 3 బైక్ లు మరియు విజయవాడ నందు 1 బైక్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. సదరు ఇద్దరు వ్యక్తుల నుండి రికవరీ చేయబడిన మొత్తం 31 బైక్ లు (విలువ సుమారు రూ. 16 లక్షలు) రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన ప్రకాష్ నగర్ పోలీస్ లను ఎస్పీ డి.నరసింహ కిషోర్ , డిఎస్పి రమేష్ బాబులు అభినందించారు. వాహనదారులు మీ యొక్క ద్విచక్ర వాహనాలను పార్క్ చేసినప్పుడు వీల్ లాక్ లను వేసుకోవలసిందిగా, తగు జాగ్రతలు తీసుకోవలసిందిగా కోరారు.

# కోట్లాది రూపాయల అభివృద్ధి పనుల ఎజెండాతో కౌన్సిల్ సమావేశం

**అభివృద్ధి పనులు జరగటం లేదని కావాలని అసత్య ఆరోపణలు**

**మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**




జగ్గయ్యపేట మార్చి 23 మనం న్యూస్జగ్గయ్యపేట మున్సిపాలిటి ఏర్పడిన 42 సంవత్సరాల చరిత్రలో 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో సోమవారం కౌన్సిల్ సమావేశం, అనంతరంబడ్జెట్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట చరిత్రలోనే మున్సిపాలిటీగా ఏర్పడిన 42 సంవత్సరాలు తర్వాత ఒక సమావేశంలో 9 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కౌన్సిల్ సమావేశంలో అజెండాలో పెట్టడం ఇదే మొదటిసారి అని, 80 అంశాలపై రేపు చర్చ జరగబోతుందని, కేవలం కూటమి ప్రభుత్వ సుపరిపాలన వల్లే ఇలా అత్యధిక నిధుల సహాయంతో అభివృద్ధి పనులు జరగబోతున్నాయని మున్సిపల్ చైర్మన్ ధీమా వ్యక్తం చేశారు. కొంతమంది వైఎస్ఆర్సిపి నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గరనుంచి ఏ విధమైన పనులు జరగలేదని,ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నట్లు ఇక్కడ ఎవరూ కూడా ప్రజలు తప్పుదారి పట్టే స్థితిలో లేరని, వారికి అన్ని నిజాలు తెలుసునని కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి జగ్గయ్యపేట అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, అనుకోని పరిస్థితుల్లో వచ్చిన వరదల కారణంగా సుమారు 80 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో మూడు నెలల క్రితం పైపులైన్లు, రోడ్లు పనులు పనులు జరిగాయని, వారు ఆరోపిస్తున్నట్లు కాంట్రాక్టు పనులు అన్నీ కూడా టిడిపిలో వారికే ఇస్తున్నట్లుగా నామినేషన్ పనులు చేపిస్తున్నట్లుగా ఆరోపణలు చేయడం నిజంగా ఆశ్చర్యంగా ఉందని, అప్పటికప్పుడు ప్రజలకు పైప్లైన్ అందుబాటులో తీసుకురావాలని ఉద్దేశంతో ఎవరైతే కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారో వారికి పార్టీతో సంబంధం లేకుండా నామినేషన్ వర్కులు ఇవ్వడం జరిగిందని, పైప్ లైన్లు వేసి ప్రజలకు మంచినీరు అందించాలని సదుద్దేశంతోనే త్వరితగతిన పనులు చేశామని తెలిపారు.అలాగే ఎర్రకాలువ వేపల వాగు ప్రక్షాళన కోసం సంవత్సరానికి కోటి రూపాయల కేటాయిటాయించాలని ఆయన కోరడం మున్సిపాలిటీ పై, మున్సిపల్ నిధులపై వారికున్న అనుభవ రాహిత్యం అర్థమవుతుందని, ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి టాక్స్ ల ద్వారా వచ్చేది నాలుగు కోట్ల రూపాయలు అయితే దానిలో డ్రైనేజ్ వ్యవస్థకే కోటి రూపాయల కేటాయించమనడం ప్రజలను తప్పుదారి పట్టించడమే అని,వారికి వారే ఆత్మ విమర్శ చేసుకోవాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి తన పుట్టినరోజు సందర్భంగా జగ్గయ్యపేట విచ్చేసి అప్పటి ఎమ్మెల్యే గారి సమక్షంలో వేపల వాగు ఎర్రకాలువ ప్రక్షాళనకు ఐదు కోట్ల రూపాయలు వెనువెంటనే, తక్షణమే కేటాయిస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు కాలయాపన చేసి, మేము చెప్పులు అరిగేలా తిరిగిన నిధులు కేటాయించలేదని, వైయస్సార్సీపి నాయకులను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని మిమ్మల్ని ఏ స్థాయిలో ఉంచాలో నిర్ణయించుకున్నాకే ఇప్పుడు ఈ పరిస్థితుల్లో మీరు ఉన్నారని, ఇప్పటికైనా అర్థం చేసుకొని ప్రజలకు మంచి చేసే అవకాశం రావాలంటే, చేసే పని, మాట్లాడే మాట జాగ్రత్తగా మాట్లాడాలని, ఇలా ప్రజలను తప్పు తప్పుదారి పట్టించే ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

## భద్రాచలానికి ప్రత్యేక బస్సులు.



అమలాపురం మార్చి 23 మనం ప్రతినిధి ఏప్రిల్ 6వ తేదీ ఆదివారం శ్రీరామనవమి నాడు భద్రాచలం నందు జరగబోవు శ్రీ సీతారామ కళ్యాణం ను పురస్కరించుకొని అమలాపురం డిపో నుండి 5 వ తేదీ శనివారం ఉదయం 8.30 నిముషాలు నుండి రాత్రి 08.30 గంటల వరకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిపో మేనేజర్ చల్లా. సత్యనారాయణ మూర్తి తెలియజేశారు. ఏప్రిల్ 6 వ తేదీ కళ్యాణం పూర్తయిన తర్వాత భద్రాచలం నుండి అమలాపురం రావడానికి మధ్యాహ్నం1.30 నిముషాలు నుండి రాత్రి 7 గంటల వరకు ప్రతి అరగంటకు సాధారణ చార్జీలతో ప్రత్యేక బస్సులు నడపబడునని వీటికి ఆన్లైన్లో అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదని, వివరాలకు సెల్ నెంబర్ 9959225576 సంప్రదించాలని, కావున భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి తెలియజేశారు

## అయ్యో... రోడ్డు బాగు చేయండి...!

**ఎమ్మెల్యే బుచ్చిబాబుకు వినతి**



కాట్రేనికోన మార్చి 23 మనం న్యూస్ కాట్రేనికోనముమ్మిడివరం రాకపోకలకు ప్రధాన రహదారి కావడం... రైతుల పాడిపంటలు తరలించడానికి...ముఖ్యంగా అయినాపురం పరిసర గ్రామాల ప్రజల రాకపోకలకు ప్రధాన రహదారిని బాగు చేయాలని ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు)ను అయినాపురం గ్రామస్తులు విన్నవించారు. ఆదివారం నాడు ఎమ్మెల్యే బుచ్చిబాబును కలసి వినతిపత్రాన్ని అందజేసారు. వరి పంటను తరలించడానికి, అయినాపురం గ్రామ ప్రజలు రాకపోకలకు అయినాపురం రోడ్డే ప్రధాన రహదారి అని, ముఖ్యంగా గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే అంబులెన్స్లు కూడా రాలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ రహదారి ఏర్పాటు చేసి దశాబ్దకాలం పైబడినా ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని, ఈ రహదారి అభివృద్దికి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుచ్చిబాబు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అయినాపురం రోడ్డు మంజూరైందని, గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అభివృద్ధి జరగలేదని, గత వైసీపీ హయాంలో రోడ్డు అభివృద్ధి కోసం తాను కూడా పోరాడానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బొంతు నాగరాజు, చిక్కాల ఆంజనేయులు, మట్టా సత్తిబాబు, రెడ్డి నాని, అయ్యల రమేష్, పులిమే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

మనం

సోమవారం 24 - 03 - 2025

## యధా విధిగా ప్రజా సమస్య ల పరిష్కారం గ్రీవెన్స్ కార్యక్రమం



అమలాపురం, మార్చి 23, మనం ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 24 సోమవారం ఉదయం 10 గంటలనుండి యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్లోని గోదావరి భవన్ లో జరుగునని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాస్థాయితోపాటు డివిజన్, మండలం,మున్సిపల్ స్థాయి లో కూడా గ్రీవెన్స్ కార్యక్రమం జరుగునని కలెక్టర్ పేర్కొన్నారు.డివిజన్ స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమం జిల్లాలోని మూడు రెవెన్యూ డివిజనల్ అధికారుల కార్యాలయాలలో జరుగుతాయని డివిజనల్ స్థాయి అధికారులు అందరూ సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయాలలో పాల్గొంటారన్నారు. మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమం సంబంధిత మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని.. ఈ కార్యక్రమంలో సంబంధిత మండల తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారుల తో పాటు మండల స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ స్పష్టం చేశారు

## నానీ కపోతాలు రచయిత రాంబాబుకు సన్మానం




కాట్రేనికోన మార్చి 23 మనం న్యూస్ :కాట్రేనికోనకు చెందిన కవి, ఉపాధ్యాయుడు చింతా రాంబాబు "నానీ కపోతాలు" అనే నానీల సంపుటి ను స్వీయ రచన చేశారు.తెలుగు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ప్రముఖ కవి, నానీల ప్రక్రియ సృష్టికర్త డా. యన్. గోపి చేతుల మీదుగా ఆదివారం హైదరాబాద్లోని రామంతపూర్ లో సంపుటిని ఆవిష్కరించటం జరిగిందని రచయిత రాంబాబు తెలిపారు . నానీల నాన్న డా. యన్. గోపి రచయిత రాంబాబుకు శాలువా కప్పి సత్కరించి అభినందించారు . ఈ కార్యక్రమంలో కవి కుడికాల వంశీధర్ (సాఫ్ట్వేర్ ఇంజనీర్) పాల్గొనట్లు రచయిత తెలిపారు..

# ముగిసిన ఉల్లాస్ పరీక్షలు



కాట్రేనికోన మార్చి 23 మనం న్యూస్ కాట్రేనికోన మండలము లో 50 సెంటర్లు లలో ఎంపీడీవో ఎస్ వెంకట చలం, ఎం ఈ ఓ ఎం వెంకట రమణ, ఐసీడీఎస్ సిబ్బంది సహకారము తో మండలం లోని 791 మంది అభ్యాసకులు తో ఉల్లాస్ పరీక్షలు ఆదివారం పూర్తి చేయటము జరిగిందని వెలుగు ఏ పి ఎం వేదరాజు శ్రీనివాస రాజు తెలిపారు

## ఆక్వా జోన్ రీ సర్వే పూర్తి
## మూడు రోజులు గ్రామ సభ లు నిర్వహణ

**ఎఫ్ డి ఓ గోపాల కృష్ణ**

కాట్రేనికోన మార్చి 23 మనం న్యూస్ డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అమలాపురం వారి ఆదేశములను అనుసరించి జి ఓ ఎం ఎస్ నెంబర్ .16,లోని నిభందనల ప్రకారం అమలాపురం డివిజన్, కాట్రేనికోన మండలంలోని మొత్తం 14 గ్రామములలో గ్రామ స్దాయి కమిటీ(వి ఎల్ టి)ల ద్వారా ఆక్వా జోనేషన్ రీ సర్వే చేయడం జరిగినదని కాట్రేనికోన మత్స్య శాఖ అభివృద్ధి అధికారి గోపాల కృష్ణ తెలిపారు గతంలో అనగా 2018 మరియు 2023 లో చెరువులకు సంబంధించిన రెవిన్యూ సర్వే నెంబర్లను ఆక్వా జోన్ పరిధిలోనికి తీసుకువచ్చి రెండు సార్లు ఆక్వా జోన్ గెజిట్ లను ప్రచురించడమైనది. అయితే గతంలో ప్రచురించిన రెండు ఆక్వా జోన్ గెజిట్ లో నమోదు కానీ చెరువుల యొక్క సర్వే నెంబర్లను మరియు వ్యవసాయానికి అనుకులంగా లేని, ఆక్వాచెరువులు తవ్వుటకు అనుకులంగా వున్న భూములను గ్రామ స్దాయి కమిటీ(వి ఎల్ టి)ల ద్వారా రీ సర్వే చేయడం జరిగినది. ఈ వివరములను సంబంధిత నమూనా లయందు పొందు పరచడమైనది. ఈ వివరములను గ్రామపంచాయితీ కార్యాలయం యొక్క నోటీసు బోర్డు నందు ప్రచు రించడమైనది. ఆదేవిధంగా జిల్లా కలెక్టరు వారి ఆదేశముల ప్రకారం ఈ నెల 25, 26, 27 తేదీలలో కాట్రేనికోన మండలంలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించడం జరుగుతాయని తెలియజేసారు ఈ నెల 25 న చెయ్యరు, కాట్రేనికోన, ఉప్పుడి, చిర్రయానం, 26 వ తేదిన బ్రహ్మసమేద్యం, పల్లంకుర్రు, కందికుప్ప, దొంతుకుర్రు 27. వ తేదీన లక్ష్మీవాడ, పెనుమల్ల గెద్దనాపల్లి లలో గ్రామ సభలు జరుగును

## రాజకీయ లబ్ధి
## కోసమే తెలుగుదేశం నేతలపై ఆరోపణలు

**వైకాపా నేతల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన.**

**పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ నేత చింతల సీతారామయ్య**



పెనుగంచిప్రోలు మార్చి 23 మనం న్యూస్ పెనుగంచిప్రోలు వైకాపా నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం తెదేపా నాయకుల పై నిందలు వేస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అన్నారు. అమ్మవారి ఉత్సవంలో జరిగిన అరెస్టులకు తెదేపా నాయకులకు సంబంధం లేదని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ అమ్మవారి సాక్షిగా చెబుతున్నాను ఎవరిపైన కంప్లైంట్ ఇవ్వలేదు ఎవరి పేర్లు కూడా మేము చెప్పలేదు అని ఆయన తెలిపారు పోలీసు వారు పెట్టిన కేసులే గాని మాకు ఎలాంటి సంబంధం లేదు అని ఆయన తెలిపారు . గత 20 సంవత్సరాల నుండి పెనుగంచిప్రోలు అభివృద్ధికి పాటుపడ్డాము గాని కేసులు గాని ఇతర ఏ విషయాల్లో మేము తలదూర్చలేదు. నాకు తోచినంత పేదవారికి సహాయం చేశాను గాని ఎవరి మీద నేను కేసు గాని ఇతరత్రా కార్యక్రమాల జోలికి వెళ్ళను . లేనివారికి సహాయం చేయడమే గాని కేసులు పెట్టే సంస్కృతి మా దగ్గర లేదు నేను గాని మా నాయకులు,కార్యకర్తలు గాని ఎప్పుడూ ఒకరికి సహాయం చేయాలని ఆలోచనతో ఉంటారు గాని కేసులు పెట్టే సంస్కృతి మాకు లేదు,అది మా తెలుగుదేశం పార్టీ సంస్కృతి .ఇకనుండి అయినా వైకాపా నాయకులు అలాంటి ఆలోచనలు మానాలని కోరు కుంటున్నట్లుతెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



యు కొత్తపల్లి మార్చి 23 (మనం న్యూస్) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితులకు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ చేతుల మీదుగా అందించారు అమీనాబాద్ ల కు చెందిన సికోటి స్రవంతి కుటుంబానికి 40650, సూరాడ కామేశ్వరరావుకి 1,5343 రూపాయల చెక్కులను అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకు లాగా ఆదుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి, సికోటి నానాజీ, సనపయ్య, చోడిపల్లి ప్రసాద్, కోడా జగన్నాథం, బా దిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నాయకుడు వేల్పులు రమేష్ భూ దందా





కంచికచర్ల మార్చి 23 ,మనం న్యూస్: అధికారం కోల్పోయిన,పదవి లేకపోయినా చింత చచ్చిన పులుపు చావలేదని సామెత వైసిపి నాయకుల్ని చూస్తుంటే గుర్తొస్తుంది .గత వైసిపి ప్రభుత్వం లో చోటామోటా నాయకులు చేసిన తప్పే వైసిపి ఘోర ఓటమి పాలు అవటానికి నిదర్శనం బహుశా ఇదేనేమో ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర గ్రామానికి చెందిన వైసిపి నేత వేల్పుల రమేష్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయినప్పటికీ గ్రామంలో తన హవా ఇంకా సాగిస్తూ సామాజిక వర్గాన్ని అడ్డం పెట్టుకొని అందర్నీ భయభ్రాంతులకు గురి చేస్తూ,ల్యాండ్ సెటిల్మెంట్లకు అడ్డగా మారాడు .తాజాగా ఒక స్థలం విషయంలో బలవంతంగా స్థలం యజమాని చేత తనకు అనుకూలంగా వ్రాయించుకున్న పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించిఅతన్ని బెదిరించడంతో తుమ్మలజోజి అనే వ్యక్తి కంచికచర్ల పోలీస్ స్టేషన్లో వైసిపి నాయకుడు వేల్పుల రమేష్ పై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు వైసిపి నాయకుడు వేల్పుల రమేష్ ని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు న్యాయస్థానం అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై రాజు తెలిపాడు.

## ఈ నెల 24వ తేదీ సోమవారం ప్రజా
## సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ మార్చ్ 23 మనం ప్రతినిధిఈ నెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారుప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## పన్ను చెల్లించని వారిపై చర్యలు తీసుకొంటాం



**అత్యవసర సేవలను నిలిపివేయడం జరుగుతుంది**

**పన్నులు చెల్లించి మౌలిక సదుపాయాల కల్పన కు, సక్రమ నిర్వహణకు సహకరించండి**

**ఆస్తిపన్ను బకాయిలు రూ.10 కోట్లు, నీటి చార్జీల బకాయిలు రూ.2 కోట్లు**

**– నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్**

రాజమండ్రి మార్చ్ 23 మనం ప్రతినిధి రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు పన్ను చెల్లింపుదారులు చెల్లించాల్సిన పన్నులు, పన్నేతరములను వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని మునిసిపల్ కమిషనరు కేతన్ గార్గ్ కోరారు.ఆదివారం ఉదయం ఆర్ ఎమ్ సి అధికారులు, క్షేత్ర స్థాయి సిబ్బందికి టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేతన గార్గ్ ఆదేశాలు జారీ చేస్తూ, ప్రస్తుత ఆర్ధిక సంవత్సరము వారం రోజులలో ముగియుచున్నందున పన్నులు , పన్నేతరములు వసూళ్ళు వేగవంతం చేసి లక్ష్యాలను పూర్తి చేయాలని , ఆమేరకు రెవెన్యూ విభాగపు అధికారులను రోజూ వారి లక్ష్యాలని సిద్ధం చేసుకోవాలన్నారు. పన్నుల వసూళ్ళ ప్రగతిపై డిప్యూటి కమిషనరు, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పరిపాలనా కార్యదర్శులకు సూచనలు చేశారు. వసూళ్ళను సమీక్షిస్తూ యిప్పటివరకు ఆస్థిపన్ను రూపేణా రూ.60.71 కోట్లు చేసారని, యింకా సుమారు రూ.10.00 కోట్లు దాకా వసూలు చేయాల్సివుందన్నారు. వెంటనే సదరు మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. నీటి చార్జీలు కూడా రూ.2.00 కోట్లు మేర వసూలు చెయ్యాల్సి ఉందన్నారు. బకాయిలు వున్న వారికి నోటీసులు యివ్వాలని పన్ను చెల్లించని వారి యిళ్ళ యొక్క అత్యవసర సర్వీసులైన కుళాయి, కరంటు కనెక్షన్లు తొలగించాలని ఆదేశించారు. నిన్నటి రోజున 10 కరంటు కనెక్షన్లు కూడా తొలగించామని అన్నారు. ఉగాది, రంజాను సందర్భముగా ఆదివారం 30 వ తేదీ , 31వ తేదీ రంజాన్ పండుగ వరుసగా శెలవులు వచ్చినందున వసూళ్ళు ది.29- వ తేదీ శనివారం లోగా పూర్తి చేయాలని అన్నారు. ఈ విషయం ప్రజలకు తెలియచేసి వారికి అవగాహన కల్పించాలని , నగర అభివృద్ధిలో అన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయకుండా అలక్ష్యం చూపిస్తే క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ టెలికాన్ఫరెన్సులో డిప్యూటి కమిషనరు ఎస్.వి.రమణ, రెవెన్యూ అధికారులు కె.బి.ఆర్.రవికుమార్ , సిహెచ్.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, పరిపాలనా కార్యదర్శులు తదితరములు పాల్గొన్నారు.

## పేరుకు మాత్రమే బహిరంగ కాంట్రాక్ట్ టెండర్లు...!!!

**కేటాయింపు మాత్రం దొడ్డిదారిలోనే...!!!!**

**ప్రతి శాఖ లోనూ అవినీతి కంపే...!!!!**




సంస్థ లోపల కోల్ ప్లాంట్లో రైల్వే అధికారుల కు కేటాయించ బడి కాంట్రాక్టు పద్ధతిలో తిరుగుతున్న పెట్రోల్ కారు




ఏ ఫోటో కింద దాని ట్యాగ్ లేన్ పెట్టండి సార్ కచ్చితంగా నేను పెట్టాను కదా అదే పెట్టండి సేమ్ ఫోటో కింద రాసి ఉన్నది

ఇబ్రహంపట్నం, మార్చి23, మనం న్యూస్నిబంధన లకు త్రిలోదకాలు ఇస్తున్న అధికారులుపేరుకు మాత్రమే బహిరంగ టెండర్, కేటాయించడం మాత్రం దొడ్డిద్దారిలోనే. కనీసం ఈ ప్రాంత ప్రజలు అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా పేపరు ప్రకటన కూడా ఇవ్వరు. తమ కార్యాలయాలలో నోటీసుల బోర్డులలో మాత్రమే అంటిస్తారు. గత కొద్ది రోజుల క్రితం కొన్ని కార్లను ఆయా శాఖలకు లీజు పద్ధతిలో అందించుటకు ఒక టెండర్ నోటీసును అంటించారు. విషయం బయటకు పోకుండా చేయాలని చూసినా మరి కొంతమంది టెండర్లు వేయటానికి ఉత్సాహం చూపించారు. ఎంతమంది టెండర్ వేసిన తమతో లాలూచీలో ఉన్నటువంటి డిఆర్ ట్రావెల్స్ మాత్రమే కట్టబెట్టేలా చూస్తున్నారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఏం జరుగుతుందో వేచి చూద్దాం

### స్వలాభాల కోసం అధికారుల కక్కుర్తి

ప్రమాదాలలో కూడా అత్యంత ప్రమాదకరమైన ప్రమాదాలు జరిగే పరిశ్రమలలో విద్యుత్ పరిశ్రమ ప్రధానమైనది. ఇక్కడి అధికారులు ఎంత నిర్లక్ష్యం గా నిర్ణయాలు తీసుకుంటారంటే వీరి స్వలాభాల కోసం ఇక్కడ పనిచేసే వేలాది కార్మికుల ప్రాణాలు ఫణంగా పెట్టే నిర్ణయాలకు కూడా తీసుకుంటారన్న వాదనలు ఉన్నాయి. ఈ ప్లాంట్లోకి అడుగు పెట్టాలంటే ఎంతటి వారికైనా గేట్ పాస్ ప్రధానమైనది. ఒకవేళ ఎవరైనా అధికారులను కలవాలంటే అప్పటికప్పుడు టెంపరరీ గేట్ పార్సను తయారు చేసి మరి ప్లాంట్ లోకి అనుమతిస్తారు. ఈ ప్లాంట్ లోకి పెట్రోల్ వాహనాలు నిషేధం. ఎందుకంటే ఈ ప్లాంట్లో బొగ్గు మరియు పలు ప్రమాదకరమైన సందర్భాలు పెట్రోల్ చే ఏర్పడతాయి కాబట్టి పెట్రోలు సంబంధించిన వాహనాలు నిషేధం లోపల పనిచేసే కార్మికులకు కూడా దూరంగానే పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తుంటారు. కానీ కాంట్రాక్టు టెండర్ల ద్వారా ఈ ప్లాంట్లో పెట్రోల్ వాహనాలు తిరుగుతున్నాయి అంటే ఇది ఎవరూ నమ్మరు కానీ వాస్తవం. ఎక్కడ పనిచేసే అధికారుల పరిస్థితి ఎలా ఉందో చెప్పుకోవడానికి ప్రత్యక్ష నిదర్శనం కోల్ ప్లాంట్లో పనిచేస్తున్నటువంటి ఏపీ 39 క్యూ ఏ 0098 నంబరు గల పెట్రోలు వాహనం. పలువురు ఈ వాహనం పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు శూన్యం. ఇది వి టి పి ఎస్ లో ఉన్నటువంటి పలు శాఖల అధికారులు నిర్లక్ష్య వైఖరికి ప్రత్యక్ష ఉదాహరణ.

### కాంట్రాక్టు దారులతో అధికారుల లాలూచీ

వి టి పి ఎస్ లో పనిచేసే అధికారులు కాంట్రాక్టు దారులతో ఎంతటి లాలుచీ కైనా వెనకాడరు అన్నదానికి ప్రత్యక్ష ఉదాహరణ లు అనేకం. గత కొద్ది రోజుల క్రితం ఇదే సంస్థలో పనిచేసేటటువంటి ఒక వాహనంలో విటిపిఎస్ లో అత్యంత విలువైన వస్తువులను చోరీ చేసి పట్టుబడిన వాహనంపై అధికారులు ప్రదర్శించిన ఉదాసీనతే ప్రత్యక్ష ఉదాహరణ. దొంగతనం చేసి పట్టుబడిన ఏపీ 39 యుఎన్ 5412 నంబరు గల వాహనాన్ని తక్షణమే వి టి పి ఎస్ సంస్థ తన కాంపౌండ్ నుండి నుండి బయటకు గెంటియాల్సినా అలా చేయకుండా మరలా అదే వాహనాన్ని ఇప్పటికీ కంటిన్యూ చేస్తూ మరల అదే సంస్థకు చెందినటువంటి వాహనాల ను రేపు నిర్వహించే టెండర్లకు సైతం వారి నుండి టెండర్లు స్వీకరిస్తున్నారంటే ఎంతటి అవినీతికి అధికారులు పాల్పడుతున్నారో అర్థమవుతుంది. ఆ వాహనంపై చర్య తీసుకోకుండా డ్రైవర్లుగా పనిచేసే వారిపై చర్య తీసుకుని చేతులు దులుపుతున్నారు అధికారులు. అదేమని అధికారులను ఈ విషయం గురించి తెలిసిన వారు ప్రశ్నిస్తే విద్యుత్ సౌదాలో కూడా ఆ కాంట్రాక్టు సంస్థ వారే వాహనాలను సప్లై చేస్తున్నారట వారిని మనమేం చేయలేమంటూ సమాధానం చెప్తున్నారంటే ఇది ఏ స్థాయిలో నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు.

### సంస్థ జేబుకు చిల్లు పెట్టే డీజిల్ స్కాం

ఇక్కడ పనిచేసే సెక్యూరిటీ సంస్థలకు వీటిపిఎస్ యాజమాన్యం కొన్ని వాహనాలను కేటాయిస్తుంది. వాహనాల టెండర్ల సమయంలో ఇన్ని కిలోమీటర్లకు గాను ఇంత చెల్లిస్తామని దీనికి అంగీకరించే వ్యక్తులు టెండర్లలో పాల్గొనాలని పేర్కొంటుంది. ఆ షరతులకు లోబడి వాహనదారులు తొండలలో పాల్గొని తమ వెహికల్ను ఆ సంస్థకు అప్పజెప్తారు ఉదాహరణకు ఒక బొలెరో వాహనం నెలకు 4500 కిలోమీటర్లకు గాను ఎంత చెల్లిస్తామని ఉంటుంది అయితే తక్కువ తిరిగినా కానీ సమస్త వాహనదారులకు టెండర్ సమయంలో పేర్కొన్న ధరను చెల్లిస్తోంది. ఇక్కడే అసలైన మతలబు వారికి బిల్ అవ్వడానికి అనుమతి కావలసిన అధికారులు మీరు ఈనెల తక్కువ కిలోమీటర్లు తిరిగినందున మీకు ఇంత డీజిల్ ఆదా అవుతుంది ఆ మొత్తాన్ని వాక్కు సమర్పించినట్లయితే మీకు రావలసిన బిల్లుకు సంబంధించిన అనుమతులపై సంతకం చేస్తామని గత కొద్ది కాలం నుండి వాహనదారుల నుండి వసూలు చేస్తున్నారని బహిరంగంగానే గుసగుసలు వినిపిస్తున్నాయి. సంస్థ నుండి జీతాలు తీసుకుంటున్నాం కదా సంస్థకు మేలు చేస్తున్నారంటే తప్పులేదు. కానీ కాంట్రాక్టర్ల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారంటే ఎంతటి అవినీతికి ఒడిగడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.

### ఈఎస్ఐ పిఎఫ్ ఎర గా కార్మికుల శ్రమ దోపిడి

నిరక్షరాస్యులైన శ్రామికులకు ఈఎస్ఐ పీఎఫ్ లను ఎరగా చూపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన జీతభత్యాలను చెల్లించకుండానే శ్రామికులను మిట్ట నిలువుగా దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్లు వీటీపీఎస్ లో ఎందరో. వి టి పి ఎస్ ఎస్ ఆధీనంలో ఉండే ఏ బి సి మరియు ఎస్ కాలనీ లో పరిశు భ్రత విషయమై ఎందరో కార్మికులు కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తూ ఉంటారు. సంస్థ లోపల కోల్ ప్లాంట్ అలాగే కొన్ని చోట్ల కాంట్రాక్టు బేసిక్ పై కాంట్రాక్టర్ల వద్ద పనిచేసే కార్మికులకు, వాహన డ్రైవర్లకు కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించవలసిన పూర్తిస్థాయి జీతభత్యాలు చెల్లించకుండా కార్మికులను నిట్ట నిలువుగా దోపిడీ చేస్తున్నారని కూడా పలు ఆరోపణలు ఉన్నాయి..